క్లుప్తంగా

నాగారం ఎంపీఓకు ఉత్తమ కవి పురస్కారం



హైదరాబాద్‌లో ఉత్తమ కవి పురస్కారం అందుకుంటున్న ఎంపీఓ ధార శ్రీనివాస్

నాగారం : ఆలూరి కల్చరల్ అండ్ సోషల్ ఆర్గనైజేషన్, ఆలూరి విల్సన్ ఫౌండేషన్ 21వ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లోని త్యాగరాయ గానసభలో పలువురికి విశిష్ట సేవా పురస్కారాలు అందజేశారు. నాగారం మండల పంచాయతీ అధికారి (ఎంపీఓ)గా పనిచేస్తున్న ధారా శ్రీనివాస్ సాహిత్యం రంగంలో చేస్తున్న సేవలను గుర్తించి ఉత్తమ కవి పురస్కారం- 2023ను అందజేశారు. ప్రముఖ కవి, రచయిత పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ చేతులమీదుగా ఎంపీఓ ధార శ్రీనివాస్ అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలూరి కల్చరల్ అండ్ సోషల్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు ఆలూరి విల్సన్, వడ్డేపల్లి కృష్ణ, శంకరం, శంకర్ నారాయణ, అంజనీకుమారి, ఇందిర, కవులు, రచయితలు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ జానమ్మకు నివాళి



జానమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మల్లు నాగార్జున్‌రెడ్డి, తదితరులు

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని భక్తాళాపురం గ్రామ మాజీ సర్పంచ్ వడ్డే జానమ్మ జీవితం అందరికీ ఆదర్శమని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. బుధవారం గ్రామంలో ఏర్పాటు చేసిన జానమ్మ సంతాప సభలో పాల్గొని మాట్లాడారు. జానమ్మ ఏడు సంవత్సరాల పాటు సర్పంచ్‌గా పనిచేసి గ్రామాభివృద్ధికి పాటు పడినట్లు తెలిపారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు, మట్టిపెల్లి సైదులు, కోట గోపి, వీరబోయిన రవి, యర్రంశెట్టి వెంకటేశ్వర్లు, చింతం వెంకటేశ్వర్లు, సర్పంచ్ ఓంకారం, చింతం వీరభద్రయ్య, చినపంగి నర్సయ్య, నెమ్మాది పీరయ్య, రణపంగ కృష్ణ, గుంజా వెంకటేశ్వర్లు, అడివయ్య, సోమయ్య, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ వైరు తొలగించాలి

చివ్వెంల : మండల పరిధిలోని పాశ్యానాయక్ తండాలో విద్యుత్ వైరు కిందకు వేలాడుతోంది. దీంతో విద్యుత్ వైర్‌ను తొలగించాలని గ్రామస్తులు బుధవారం ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక లైన్‌మెన్‌లకు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రాణ నష్టం జరుగకముందే ఉన్నతాధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 30 గ్రామస్తులు పాల్గొన్నారు.

రూ.20వేల ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

అర్వపల్లి : కాసర్లపహాడ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ వేముల గణేష్ తల్లి, సీనియర్ నాయకురాలు భద్రమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో బుధవారం గణేష్ పదో తరగతి మిత్రులు అతడికి రూ.15 వేల ఆర్థిక సాయం అందజేశారు. అలాగే జాజిరెడ్డిగూడెం పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డికి రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో టెన్త్ క్లాస్ మిత్రులు వేముల విక్రం, ఉయ్యాల రాము, షేక్ రఫీ, కె.వినయ్, బి.శ్రీశైలం, కె.నాగరాజు, వి.నరేష్, శ్రావణ్, ప్రవీణ్, శివ, బాలకృష్ణ, రఘువరణ్, శంకర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఎర్రవరం ఆలయానికి దేవాదాయ శాఖ నోటీసులు

కోదాడరూరల్ : కోదాడ మండల పరిధిలోని ఎర్రవరంలో గల దూళ్లగుట్ట శ్రీబాల ఉగ్ర లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని దేవాదాయ శాఖ స్వాధీనం చేసుకొనుటకు గాను బుధవారం నోటీసులు పంపింది. ఆలయాన్ని స్వాధీనం చేసుకోవాలని గ్రామానికి చెందిన సూరేపల్లి హుస్సేన్ గత నెల 18న నల్లగొండ దేవాదాయ- ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ కార్యాలయంలో తెలిపాడు. దీనిపై దేవాదాయ శాఖ వారు స్పందించి ఆలయాన్ని తాము స్వాధీనం చేసుకొని ఆలయ నిర్వహణ చేపడుతామని తెలుపుతూ నోటీసులు జారీ చేశారు. ఏమైన అభ్యంతాలు ఉంటే పదిహేను రోజుల్లో లిఖితపూర్వకంగా తెలపాలని ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. గ్రామస్తులకు ఎలాంటి అభ్యంతరాలు లేకపోతే దేవాదాయ చట్టం ప్రకారం రిజిస్ట్రేషన్ చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ నోటీసును ఆలయం వద్ద, గ్రామ పంచాయతీ కార్యాలయం, రెవెన్యూ, పోలీస్, మండలాభివృద్ధి కార్యాలయాలకు పంపనున్నట్లు పేర్కొన్నారు.

బిడ్డకు తల్లిపాలే శ్రీరామ రక్ష



సూర్యాపేట : మాట్లాడుతున్న మున్సిపల్‌చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ



తిరుమలగిరిలో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజిని

సూర్యాపేట : పుట్టిన బిడ్డకు తల్లిపాలే శ్రీరామరక్ష అని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. మెప్మా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించిన పట్టణ స్థాయి అవగాహన కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. అనంతరం జిల్లా సంక్షేమ అధికారిణి జ్యోతిపద్మ మాట్లాడుతూ మహిళా శిశు సంక్షేమ శాఖ, ఆరోగ్య శాఖ, పురపాలక శాఖలు సంయుక్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి, మెప్మా జిల్లా అధికారి రమేష్‌నాయక్, ఏఈ ఆదిలక్ష్మి, స్వరూప రాణి, సీడీపీఓలు కిరణ్మయి, రూప, ఐసీడీఎస్ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

సూర్యాపేట రూరల్ : పుట్టిన బిడ్డకు తల్లిపాలే శ్రీరామ రక్ష అని డీఆర్‌డీఏ పీడీ కిరణ్‌కుమార్ అన్నారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి అధ్యక్షతన స్త్రీ శిశు సంక్షేమ శాఖ సౌజన్యంతో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 1 నుంచి 7వ తేదీ వరకు తల్లి పాల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ జీడి భిక్షం, ఎంపీడీఓ శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస్ నాయుడు, వైద్యాధికారి స్రవంతి, సీడీపీఓ కిరణ్మయి పాల్గొన్నారు.

తిరుమలగిరి : పుట్టిన బిడ్డకు తల్లి పాలే శ్రీరామ రక్ష అని మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజనీరాజశేఖర్ అన్నారు. తల్లిపాల వారోత్సవాలపై బుధవారం మున్సిపాలిటీ కార్యాలయంలో మెప్మా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్, సీహెచ్ఓ బిచ్చునాయక్, రేణుక, బుచ్చిబాబు, సీడీపీఓ సాయిగీత, సూపర్‌వైజర్ ఖైరూన్నీసా పాల్గొన్నారు.

తల్లిపాల ప్రాముఖ్యత తెలియజేయాలి

అర్వపల్లి : తల్లిపాల ప్రాముఖ్యతను గ్రామగ్రామాన తెలియజేసి ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్య యాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ కోరారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలపై బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బందికి అవగాహన సమావేశం నిర్వహించారు. అలాగే వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ పి.యాదగిరిరెడ్డి, ఎంపీఓ సందీప్‌కుమార్, సీహెచ్ఓ చరణ్, ఐసీడీఎస్ మండల సూపర్‌వైజర్ అనిత, ఏపీఏం మల్లేష్, సీసీ నగేష్, వీఓఏలు పాల్గొన్నారు.



చివ్వెంల : మండల పరిషత్ కార్యాలయంలో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న అధికారులు



అర్వపల్లిలో తల్లిపాల వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

నాగారం : తల్లి పాలు బిడ్డకు ఎంతో శ్రేష్ఠమైనవని ఎంపీడీఓ గాలి శోభారాణి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ తల్లి పాల వారోత్సవాల ర్యాలీ, అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ మణిదీప్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అనురాధ, అంగన్‌వాడీ టీచర్లు సుమిత్రదేవి, హరిత, వసంత, ఆయా గ్రామాల అంగన్‌వాడీలు, ఏఎన్ఎంలు, ఆశలు, వీబీకేలు, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

తల్లి పాలు అమృతం

మద్దిరాల : తల్లి పాలు అమృతం వంటివని తహసీల్దార్ అమీన్‌సింగ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లి పాల వారోత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తల్లిపాలతో చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. బాలింతలు పౌష్టికారం తీసుకుంటే పిల్లలు కూడా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సరోజ, ఏఓ వికాస్ పాటిల్, వైద్యాధికారి కరుణ సాగర్, సర్పంచ్ ఇంతియాజ్‌ఖాతూన్ రజాక్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్, అంగన్‌వాడీ టీచర్లు, బాలింతలు, గర్భిణులు తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని జెడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య అన్నారు. తల్లి పాల వారోత్సవాలపై బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, వైద్యాధికారి స్రవంతి, ఏపీఎం అజయ్‌నాయక్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు వెంకటమ్మ, అనిషా తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

చివ్వెంల : తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని ఐసీడీఎస్ సీడీపీఓ శ్రీవాణి అన్నారు. ఈ నెల 1 నుంచి 7వ రకు నిర్వహించే తల్లిపాల వారోత్సవాలపై బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సమభావన సంఘాల సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రంగారావు, సూపర్‌వైజర్లు శ్రీదేవి, అంజలీనా, పద్మశ్రీ, సీసీలు వెంకన్న, ఉప్పలయ్య, వీబీకేలు, సమభావన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : తల్లి పాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరమని ఎంపీడీఓ భీంసింగ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఐసీడీఎస్, మహిళా సమైఖ్య, వైద్యారోగ్యశాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ తల్లి పాల వారోత్సవాల్లోని పాల్గొని, పోస్టర్లను ఆవిష్కరించారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఈ నెల 7వ తేదీ వరకు గ్రామాల్లో బాలింతలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం నర్సింహ, ఏపీఓ సురేష్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీల, ఎంపీటీసీ లతారెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : తల్లి పాలే బిడ్డకు శ్రేయస్కరమని ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో తల్లి పాల వారోత్సవాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పన్నాల రమామల్లారెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మంజులతరెడ్డి, ఎంపీఓ సుమలత, ఏపీఎం కర్ణాకర్, మండల వైద్యాధికారి అశ్రితారెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

చివ్వెంల : వట్టిఖమ్మంపహాడ్ గ్రామానికి చెందిన పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు బుధవారం సూర్యాపేట క్యాంపు కార్యాలయంలో మంత్రి జగదీష్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి జగదీష్ రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రౌతు నర్సింహారావు, మాజీ ఎంపీటీసీ పబ్బు సైదులు గౌడ్, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ దస్తగిరి, తదితరులు పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి జగదీష్ రెడ్డి

మానవ మనుగడకు మొక్కలే ఆధారం

చివ్వెంల : మానవ మనుగడకు మొక్కలే ఆధారమని తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా కో ఆర్డినేటర్ వేముల నరేష్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని భానోత్య తండాలో మొక్కల పెంపకం, వాటి సంరక్షణపై ప్రజలకు కళాబృందం ఆధ్వర్యంలో ఆట-పాట ద్వారా అవగాహన కల్పించారు. హరితహారంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై మొక్కలు నాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాజాతా బృందం సభ్యులు గంట భిక్షపతి, శంకర్, శ్రవణ్, సాయి, సుధాకర్, నిర్మల, స్రవంతి, రాధ, ప్రియదర్శిని, ఇందిర తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న కళాబృందం సభ్యులు

లింగన్న ఆశయ సాధనకు కృషి చేయాలి

నూతనకల్ : గోదావరి లోయ ప్రతిఘటన ఉద్యమ నాయకుడు పూనెం లింగన్న ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చిల్పకుంట్లలో లింగన్న నాలుగో వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు దేసోజు మధు, బొలగాని రమేష్, కూసు లింగయ్య, బానాల వెంకట్‌రెడ్డి, బత్తుల సురేష్, కూసు ఉప్పలయ్య, బత్తుల వెంకన్న, జటంగి సతీష్ పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె



అర్వపల్లి ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న గ్రామ పంచాయతీ కార్మికులు



నూతనకల్ : జీపీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడుతున్న నకిరేకంటి శంభయ్య

అర్వపల్లి : తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని అర్వపల్లి ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం 28వ రోజు కొనసాగింది. ఈ కార్యక్రమంలో కార్మికుల సంఘం మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు జీడి కృష్ణ, కన్నెబోయిన శ్రీశైలం, గుగులోతు నాగులునాయక్, చెరుకు శంకర్, యాకూబ్, ప్రవీణ్, బాషమియా, యుగేందర్ పాల్గొన్నారు.

నూతనకల్ : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కారోబార్‌ల సంఘం జిల్లా నాయకుడు నకిరేకంటి శంభయ్య కోరారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న 28వ రోజు సమ్మెలో పాల్గొని మాట్లాడారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి, కనీస వేతనం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కార్మికులు పాల్గొన్నారు.

ఎస్ఐ పరమేష్‌కు సన్మానం

నేరేడుచర్ల : నూతన ఎస్ఐ పచ్చిపాల పరమేష్‌ను సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి సింహాద్రి, నాయకులు రావుల సత్యం, లక్ష్మి, చిలకరాజు శ్రీను, వెంకన్న, ఎస్‌కే మధార్ ఉన్నారు.

విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేత

తిరుమలగిరి : మండల కేంద్రంలోని కోవనెంట్ చర్చిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బుధవారం పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మందడి పద్మారెడ్డి, కార్యదర్శి కందుకూరి లక్ష్మయ్య, కోశాధికారి సురేష్‌బాబు, చర్చి పాదర్ ఇరుగు శ్యాంసన్ తదితరులు పాల్గొన్నారు.




విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

మద్దిరాల : మద్దిరాల మండల పరిధిలోని చిన్ననెమిల ప్రభుత్వ పాఠశాలకు చెందిన రసాయన శాస్త్ర ఉపాధ్యాయుడు అల్వాల శ్రీనివాస్ బుధవారం పాఠశాలలోని 70 మంది విద్యార్థులకు రూ.5వేల విలువగల నోటు పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శివయ్య, ఉపాధ్యాయులు హమ్రున్, ఉపేందర్, యాకయ్య, సాల్మన్, ప్రదీప్‌కుమార్, ఉపేందర్‌రెడ్డి, మధు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రవాణా ఖర్చులు అందజేత

పెన్‌పహాడ్ : సుదూర ప్రాంతాల నుంచి వచ్చి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు రవాణా సౌకర్యార్థం గాజులమల్కాపురం గ్రామ సర్పంచ్ బండి ధనమ్మరామకృష్ణారెడ్డిలు బుధవారం ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గాజులమల్కాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించడం కోసం మొర్సకుంట తండా, నూర్జహాన్ పేట, జల్మాలకుంట, గూడెపుకుంట, ఎల్లప్పకుంట తండాల నుంచి విద్యార్థులు పాఠశాలకు ఆటోల్లో వస్తూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నందున తన వంతు సాయం చేసినట్లు తెలిపారు. ఆటో డ్రైవర్లకు 2023-24 విద్యా సంవత్సరానికి గానూ రూ.50వేల నగదును అందించినట్లు తెలియజేశారు.



మద్దిరాల : చిన్ననెమిల ప్రభుత్వ పాఠశాలలో నోట్ పుస్తకాలు అందజేస్తున్న ఉపాధ్యాయుడు



ఆటో డ్రైవర్లకు నగదు అందజేస్తున్న సర్పంచ్ బండి ధనమ్మ రామకృష్ణారెడ్డి

జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి

పెన్‌పహాడ్ : సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబుగౌడ్ కోరారు. అమరుల యాదిలో.. సామాజిక చైతన్య యాత్రను బుధవారం పెన్‌పహాడ్ మండల కేంద్రంలో ఆయన ప్రారంభించి మాట్లాడారు. సర్వాయి పాపన్న 373వ జయంతి ఉత్సవాలను ఈ నెల 18వరకు గ్రామ గ్రామాన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్బగాని కాశయ్య, సైదమ్మ, బోడ పరశురాములు, సైదులు, లక్ష్మణ్‌బాబు, చామకూరి లింగయ్య, మామిడి వెంకన్న, మల్లయ్య, రాంబాబు, దుర్గయ్య, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మడ్డి అంజిబాబు

కుడకుడలో కార్డన్ సెర్చ్

చివ్వెంల : కుడకుడ గ్రామంలో బుధవారం డీఎస్పీ నాగభూషణం ఆధ్వర్యంలో పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కాగితాలు లేని ఆటోలు, బైకులను సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అదే విధంగా డయల్ 100, సైబర్ క్రైమ్, గంజాయి, ట్రాఫిక్ రూల్స్, షీ టీమ్ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగభూషణం, సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



గ్రామస్తులతో మాట్లాడుతున్న డీఎస్పీ

పోలీస్ స్టేషన్ పరిశీలన

గరిడేపల్లి : కోదాడ - జడ్చర్ల ప్రధాన రోడ్డు కావడంతో వాహనాల రద్దీ మరింత పెరిగిందని, దీంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున వాహనాల వేగ నియంత్రణపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని కోదాడ డీఎస్పీ ప్రకాశ్‌యాదవ్ అన్నా రు. బుధవారం రాత్రి గరిడేపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ వసతులను పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. హైవేపై గరిడేపల్లి పోలీస్ స్టేషన్ సమీపంలో కొంత ఇరుకుగా ఉందన్నారు. కావున ఆర్టీసీ బస్సులను ఇక్కడ కాకుండా గరిడేపల్లి బస్టాండ్‌లో నిలుపుదల చేసే విధంగా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రోడ్లపై ఇష్టం వచ్చినట్లు వాహనాలు నిలపవద్దని అన్నారు. కార్యక్రమంలో హుజూర్‌నగర్ సీఐ రామలింగారెడ్డి, గరిడేపల్లి ఎస్ఐ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

ముమ్మరంగా వరినాట్లు

- నాగారం మండలంలో 19వేల ఎకరాల్లో వరి సాగు అంచనా
- ఇప్పటికే 50శాతం పూర్తయిన నాట్లు
- వర్షాలకు పెరిగిన భూగర్భజలాలు



డి.కొత్తపల్లిలో వరినాట్లు వేస్తున్న రైతులు

నాగారం : మండలంలో బోర్లు, బావుల కింద ఖరీఫ్ సీజన్ వరినాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు భూగర్భ జలాలు పెరిగాయి. దీంతో బోర్లు పుష్కలంగా పోస్తుండటంతో రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. నాగారం మండలంలో గత వానాకాలం సీజన్‌లో రైతులు 17వేల ఎకరాల్లో వరి పంటను సాగు చేశారు. ప్రస్తుత వానాకాలం సీజన్‌లో 19వేల ఎకరాల్లో వరిపంటను సాగుచేస్తున్నట్లు వ్యవసాయ అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం ఖరీఫ్ వరినాట్లతో పాటు డ్రమ్‌సీడర్ పనులు ఊపందుకున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు మండల వ్యాప్తంగా గత వారం రోజుల వ్యవధిలో 5 వేల ఎకరాల్లో వరినాట్లు వేసినట్లు వ్యవసాయ శాఖ సిబ్బంది తెలిపారు.

వరినాట్లకు కూలీల కొరత..

ప్రస్తుత వానాకాలం సీజన్లో వరినాట్లు ఊపందుకోవడంతో రైతులను కూలీల కొరత వేధిస్తోంది. రెండేళ్లుగా వర్షాలు విస్తారంగా కురుస్తుండటంతో ఖరీఫ్‌లో వరి పంట సాగు చేసేవారి సంఖ్య పెరిగింది. కూలీల కొరతకూడా ఏర్పడింది. దీంతో రైతులు అడ్వాన్స్‌గా డబ్బులు చెల్లించి కూలీలతో నాట్లు వేయిస్తున్నారు. మండంలోని పలు గ్రామాలకు ఆంధ్రప్రదేశ్, బీహార్ రాష్ట్రాల నుంచి 20 నుంచి 30 మంది కూలీలు వలస వచ్చి వరినాట్లు వేస్తున్నారు. గతేడాదితో పోలిస్తే ఈసారి కూలీ రేట్లు పెరిగాయి. ఎకరా పొలం నాటు వేసేందుకు 10 నుంచి 12 మంది కూలీలు అవసరమవుతారు. గతేడాది నాటు వేసేందుకు రూ.400 తీసుకున్న కూలీలు ఈ సారి రూ.500 వరకు వసూలు చేస్తున్నారు. ఇప్పటికే మండలంలో యాభై శాతం వరినాట్లు పూర్తయినట్లు అధికారులు పేర్కొన్నారు.

అధికారుల సూచనలు పాటించాలి



వారం రోజుల పాటు కురిసిన వర్షాలకు చెరువులు, కుంటలకు వరద నీరు వచ్చి చేరింది. దీంతో భూగర్భ జలాలు పుష్కలంగా పెరిగాయి. మండలవ్యాప్తంగా ఇప్పటివరకు 50శాతం నాట్లు వేశారు. రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించి పంటసాగు చేస్తే దిగుబడి అధికంగా వస్తుంది.

- పెందోట గణేష్, ఏఓ, నాగారం

విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంచాలి

తుంగతుర్తి : విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించాలని ఎంఈఓ బోయిని లింగయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో నిర్వహించిన ప్రాథమిక స్థాయి తొలిమెట్టు శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రెండు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తొలిరోజు తెలుగు ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి గురువయ్య, పరిశీలకురాలు జక్కి కమల, కాంప్లెక్స్ హెచ్ఎం యాకయ్య, రవీందర్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నూతనకల్ : మాట్లాడుతున్న ఎంఈఓ

ఆత్మకూరు (ఎస్) : ప్రతి విద్యార్థి కనీస సామర్థ్యాలు సాధించాలని ఎంఈఓ ధారాసింగ్ అన్నారు. ప్రాథమిక స్థాయిలో భాషా, గణిత సామర్థ్యాలు పెంపొందించేందుకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో ఆయన ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా బోధించే నైపుణ్యాలు పొందాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్లానింగ్ కోఆర్డినేటర్ శ్రవణ్ కుమార్, శంకర్ నాయక్, వెంకట రంగాచారి, మమత, లింగయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాధికారి రాములు నాయక్ అన్నారు. బుధవారం మండల రీసోర్స్ భవనంలో తొలిమెట్టు కార్యక్రమంపై నిర్వహించిన శిక్షణలో ఆయన పాల్గొని మాట్లాడారు. తరగతి గదుల్లోని ప్రతి విద్యార్థికి ఇంగ్లిష్, తెలుగు సబ్జెక్టుల్లో చదవడం, రాయడం నేర్పించాలని అన్నారు. గణితంలో కూడికలు, తీసివేతలు తదితర అంశాలపై ప్రతి ఒక్కరికీ తర్ఫీదు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఆత్మకూరులో మాట్లాడుతున్న ఎంఈఓ



తుంగతుర్తిలో..

దరఖాస్తుల ఆహ్వానం

ఆత్మకూరు(ఎస్) : కొత్తగా పట్టాదారు పాసుపుస్తకం వచ్చిన రైతులు రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి దివ్య బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ నెల 5వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ధరణిలో డిజిటల్ సంతకం అయ్యి 2023 జూన్ 18వ తేదీ వరకు పట్టాదారు పాస్‌పుస్తకాలు పొందిన రైతులు మాత్రమే బీమాకు అర్హులని తెలిపారు.

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

తుంగతుర్తి : రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే పరిహారం చెల్లించాలని సీపీయూఎస్ రాష్ట్ర కార్యదర్శి దైద వెంకన్న డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరలతో మాట్లాడారు. రైతులకు ప్రభుత్వం రూ.2లక్షల చొప్పున పంట నష్టపరిహారం చెల్లించాలని కోరారు. వరదల కారణంగా మరణించిన కుటుంబాలకు 50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఏటా వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాలు, ప్రధాన రోడ్లు జలమయం అవుతున్నాయని తెలిపారు. ఆయనతో పాటు సీపీయూఎస్ఐ నాయకులు తదితరులు ఉన్నారు.

రెడ్‌క్రాస్ సొసైటీ చైర్‌పర్సన్‌గా డాక్టర్ ప్రమీల

కోదాడరూరల్ : ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కోదాడ డివిజన్ నూతన కార్యవర్గాన్ని సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం కోదాడలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 130మంది సభ్యులున్న ఈ సొసైటీలో 100 మంది సభ్యులు ఈ సమావేశానికి హాజరు కాగా 12 మందిని మెంబర్‌లుగా, ముగ్గురిని అఫీషియో సభ్యులుగా ఎన్నుకున్నారు. చైర్‌పర్సన్‌గా డాక్టర్ కాకుమాను ప్రమీలశ్రీపతిరెడ్డి, వైస్ చైర్‌పర్సన్‌గా పబ్బా గీత, ట్రెజరరీగా తూమాటి సురేష్‌రెడ్డిలను, అఫీషియో సభ్యులుగా మల్లెల వెంకట సుబ్బారావు, జగిని ప్రసాద్, జయవరపు నరేందర్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన చైర్‌పర్సన్ డాక్టర్ ప్రమీల మాట్లాడారు. సొసైటీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఏఓ దేవకరుణ, నడిగూడెం తహసీల్దార్ నాగేశ్వరరావు, సీనియర్ అసిస్టెంట్ శ్వేత, డీటీ సంధ్యారాణి, ఆర్ఐ వెంకటనగేష్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ డాక్టర్ శ్రీపతిరెడ్డి, డాక్టర్ బ్రహ్మం, వెంకటనారాయణ. నాయకులు, తదితరులు పాల్గొన్నారు.